
అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 19 మార్చి 2026 పేజీలు : 04


# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- రైతులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం - మంత్రి సవితమ్మ - రాష్ట్రాన్ని వ్యవసాయం, ఉద్యానవనం, పట్టుపరిశ్రమల కేంద్రంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- కృష్ణా జలాలను హంద్రీనీవా ద్వారా...మడకశిర, కుప్పంకు నీళ్లు ఇచ్చిన ఘనత కూటమిదే - గోరంట్ల మండలంలోని సాములపల్లిలో రైతన్న మీకోసం ప్రోగ్రాంలో...మంత్రి సవితమ్మ


వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న మంత్రి సవితమ్మ


కరపత్రాలు విడుదల చేస్తున్న మంత్రి

**గోరంట్ల, మార్చి 18 ప్రభాతవార్త**

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి సవితమ్మ తెలిపారు. గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ సాములపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ రైతుల వద్దకే స్వయంగా వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి ఆరా తీశారు. ఇంటింటికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి పంటల స్థితిగతులు, సాగు సమస్యలు, నీటి సదుపాయాలు, ఎరువుల లభ్యత, దిగుబడి వివరాలను తెలుసుకున్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పిస్తూ "అన్నదాత సుఖీభవ" సహా వివిధ సబ్సిడీలు, ఆర్థిక సహాయాల గురించి వివరించారు. రైతు కుటుంబాలకు సంబంధిత కరపత్రాలను అందజేసి, ప్రభుత్వ హామీలను సకాలంలో అమలు చేయడంలో కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దార్శనికతతో రైతాంగ అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతగా కొనసాగుతోందని మంత్రి పేర్కొన్నారు. "రైతన్న మీకోసం" వంటి కార్యక్రమాల ద్వారా రైతుల సమస్యలను గుర్తించి, వారికి భరోసా కల్పిస్తున్నామన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని వ్యవసాయం, ఉద్యానవనం, పట్టు పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. కృష్ణా జలాలను హంద్రీనీవా ప్రాజెక్ట్ ద్వారా కుప్పం, మడకశిర ప్రాంతాలకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలుస్తున్నారని, రైతు సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సవితమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, గోపాల్‌రెడ్డి, నాగేనాయక్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత్, నారా లోకేష్ యువగళం వ్యవస్థాపకులు పచ్చ అశోక్, సర్పంచు నరసింహామూర్తి, సుబ్బారెడ్డి, బాలు, నిడిమామిడప్ప, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, ఆగిసం నాగరాజు, చింతా రామచంద్రరెడ్డి, మేకల జయరాం, ఎర్రబల్లి పద్మనాభరెడ్డి, చింతా భాస్కర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, మనోహర్, మూర్తి, కట్టుబడి అంజి, మల్లాపల్లి మహమ్మద్, వెంకటరెడ్డి, కావేరి, పవిత్రలతో పాటు ఎంపిడిఒ కమలాబాయి, ఇరిగేషన్ డిఇ లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.









## ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్


బస్సులో టికెట్ తీసుకొని దివ్యాంగులతో కలిసి ప్రయాణిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి

**శ్రీ సత్యసాయి జిల్లా, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి**

దివ్యాంగుల సాధికారతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా "దివ్యాంగ్ శక్తీ" క్రింద ప్రభుత్వం దివ్యాంగులకు కల్పించిన ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తిలో ఏపీఎస్‌ఆర్టీసీ బస్ స్టాండ్ నందు దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు ఈ రవాణా సౌకర్యం ఎంతో దోహదపడుతుందన్నారు. రానున్న రోజుల్లో దివ్యాంగుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ సర్వీసు సీట్ నెంబర్ 31లో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి సీటు నెంబర్ 16 లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆర్టీసీ సీటు నెంబర్ 27 లో దివ్యాంగులతో కలసి పుట్టపర్తి నుంచి కర్ణాటక నాగేపల్లి ,బుక్కపట్నం మీదుగా కొత్త చెరువు మీదుగా పుట్టపర్తి కి ప్రయాణించారు. బస్సులో ఉన్న దివ్యాంగుల తో కలిసి జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే,మాజీ మంత్రి ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలు, అవసరాలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో బలహీన వర్గం కాదని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే వారు అసాధారణ ప్రతిభ కనబరచగలరని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిగా వినియోగించుకుని, విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. జిల్లాలో దివ్యాంగులకు చాలా మందికి ఇళ్లస్థలాలు గృహాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నాయని దివ్యాంగులు గోవిందరాజులు, నారాయణస్వామి, చక్రపాణి ఉచిత ఆర్టీసీ బస్సులో కలెక్టర్ తోపాటు ప్రయాణిస్తూ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా , వారికి స్థలాలు, నూతన గృహాలు మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీఎస్‌ఆర్టీసీ డీఎం మధుసూధన్, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య,తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు .

## దివ్యాంగులలో ఆత్మవిశ్వాసం నింపే దిశగా ప్రభుత్వ చర్యలు

- ఉగాది సందర్భంగా మెగా జాబ్ క్యాలెండర్ విడుదల - దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి సవిత



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత, దివ్యాంగశక్తి స్కీం బస్సు ను ప్రారంభిస్తున్న మంత్రి సవిత ఆర్టీసీ డిఎం


దివ్యాంగులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి సవిత,ఆర్డీవో

**పెనుకొండ మార్చి 18 ప్రభాతవార్త:**

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి సవితమ్మ తెలిపారు. బుధవారం పెనుకొండ లోని బస్టాండ్ లో దివ్యాంగశక్తి పథకాన్ని మంత్రి సవిత ప్రారంభించారు. అనంతరం పెనుకొండబస్టాండ్ నుంచి మంత్రి క్యాంపు కార్యాలయం వరకు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణం చేసి, క్యాంప్ కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి మంత్రి సవిత భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండులో జరిగిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ అభివృద్ధితో పాటు సమాజంలో ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకాల ద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కూడా అందిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే పలు హామీలను అమలు చేస్తూ దివ్యాంగుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా దివ్యాంగులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ఈ సౌకర్యంతో విద్య, ఉపాధి, వైద్య సేవలకు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతోందన్నారు. దివ్యాంగులకు ఆర్థికంగా మద్దతు ఇవ్వడం కోసం నెలవారీ పెన్షన్‌ను రూ.4 వేల నుండి రూ.6 వేల వరకు పెంచినట్లు చెప్పారు. రాష్ట్రంలోని సుమారు 11.16 లక్షల మంది దివ్యాంగులకు ఈ పెన్షన్ అందుతుండగా, దీనిపై ప్రభుత్వం ఏడాదికి రూ.207 కోట్లకు పైగా వ్యయం చేస్తున్నట్లు వెల్లడించారు. దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు విస్తరించాయని తెలిపారు. ఇప్పటికే 21 వేల మందికి పైగా దివ్యాంగులు ఈ అవకాశాలను వినియోగించుకున్నట్లు చెప్పారు.దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ కూడా విస్తృతంగా జరుగుతోంది. వీల్ చెయర్లు, ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు,కృత్రిమ అవయవాలు వంటి పరికరాలను అందజేస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధి కోసం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పిస్తూ దివ్యాంగులను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారు. నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వడం ద్వారా ప్రయాణ సౌకర్యాలను మరింత విస్తరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, పెనుకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రంగభాష్యం తహసిల్దార్ స్వాతి,రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్ణ చౌదరి, అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు, మెప్మా సి ఓ సాధిక, మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, టిడిపి నాయకులు త్రివేంద్ర, కురుబవాండ్లపల్లి సోమశేఖర్, గుట్టూరు మల్లికార్జున, వాసుదేవరెడ్డి, కొండారెడ్డి, బిజెపి నాయకులు రామకృష్ణ, రామాంజనేయులు, జనసేన నాయకులు రంగేపల్లి నాగరాజు ,పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, మాజీ సర్పంచ్ చంద్రకాంతమ్మ నారాయణ నాయక్ , పట్టణ నాయకులు కురుబ నంజుండ, ప్రభంజన్ స్వామి సోము, చంద్రాయుడు,మల్లికార్జున, కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం, పులగూర శ్రీనివాసులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం సరిగా లేకపోతే.. ఏజెన్సీల మార్పు తప్పదు

- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.. - నగరంలోని జయప్రకాష్ నారాయణ స్కూల్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు


మధ్యాహ్న భోజనం రుచిచూస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సరిగా లేకపోతే ఏజెన్సీల మార్పు తప్పదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. బుధవారం అనంతపురం నగరంలోని జయప్రకాష్ నారాయణ మున్సిపల్ పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజుతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ దగ్గర నుంచి మొత్తం అన్ని అంశాలు పరిశీలించారు. విద్యార్థులనడిగి అక్కడ సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం ఎలా ఉందన్నది రుచి చూశారు. కొన్నిసార్లు భోజనం సరిగా లేదని.. విద్యార్థులు ఫిర్యాదులు చేశారు. మరోసారి విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వస్తే ఏజెన్సీలు మార్చివేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతిరోజు ప్రధానోపాధ్యాయుడు భోజనం ఎలా ఉందనేది రూచి చూసి అందులో ఏమైనా పొరపాట్లు ఉంటే ఎంఈఓ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంఈఓ కూడా ప్రతి వారం రెండు మూడు పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. ఇక నుంచి తాను కూడా ప్రతి వారం ఎక్కడో ఒకచోట ఆకస్మిక తనిఖీలు ఉంటాయని చేస్తానని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చాక.. విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తూ.. మెగా డీఎస్సీని విడుదల చేశారన్నారు. గత ఐదేళ్లలో ఒక ఉపాధ్యాయ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని విమర్శలు చేశారు. ఇప్పుడు మరో డీఎస్సీ ద్వారా 3500 పోస్టులను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం భోజనానికి గతంలో దొడ్డు బియ్యం ఉండేదని.. ఇప్పుడు సన్న బియ్యం తీసుకొచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 67లక్షల మంది పిల్లలకు పదివేల చొప్పున 10 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఈ బడ్జెట్ లో కూడా 38 వేల కోట్ల రూపాయలు విద్యాశాఖకు ఖర్చు చేసిందన్నారు. ప్రభుత్వం ఇన్ని చేస్తున్నప్పుడు ఎక్కడైనా పొరపాట్లు జరిగితే ఖచ్చితంగా చర్యలు కూడా తీసుకుంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు ఈ ఆకస్మిక తనిఖీలు చేసినట్టు చెప్పారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఎంతో ఓపిగ్గా పిల్లలతో చాలా సేపు మాట్లాడి వాస్తవ పరిస్థితి తెలుసుకున్నారన్నారు. ఆయన చొరవ అభినందనీయమన్నారు. ఈరోజు ఏపీలో విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పుల పట్ల దేశంలోనే అన్ని రాష్ట్రాలు ఇటు వైపు చూస్తున్నాయన్నారు. ఒక విజనరీ నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటస్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

- స్వగ్రామాలకు తరలివెళ్లిన విద్యార్థులు
- సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: ఆర్ఐఓ

**అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త**

జిల్లాలో బుధవారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరము విద్యార్థులకు కెమిస్ట్రీ పరీక్ష జరిగింది. ఈ పరీక్షలకు సెట్-2 ప్రశ్న పత్రాన్ని వాడటం జరిగింది. ఈ రోజు పరీక్షలకు (జనరల్ విద్యార్థులు) 16409కిగాను 16162 మంది హాజరు కాగా.. మిగిలిన 247 మంది గైర్హాజర్ కావడం జరిగిందని కన్వీనర్,ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం. వెంకటరమణ నాయక్ తెలిపారు. కన్వీనర్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 04 పరీక్షాకేంద్రాలను, జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి యస్.వి.యస్. గురవయ్య శెట్టి 3 పరీక్ష కేంద్రాలను, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 9 పరీక్షాకేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు 06 పరీక్షాకేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 10 పరీక్షాకేంద్రాలను తనిఖీ చెయ్యడం జరిగిందని, పరీక్షలను దిది కెమెరాల పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బుధవారంతో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసాయని, జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి సంపూర్ణ సహకారం అందించిన జిల్లా కలెక్టర్‌కి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌కి, జిల్లా అధికారులకు, చీఫ్ సూపరింటెండెంట్‌లకు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు, కస్టోడియన్లకు, ఫ్లయింగ్ స్కాడ్, సిట్టింగ్ స్కాడ్ మెంబెర్స్ కృతజ్ఞతలు తెలిపారు.



**21 నుండి స్పాట్ వాల్యూషన్:**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ముగిశాయి. ఈనెల 21వ తేదీ మొదటి విడత స్పాట్ వ్యాల్యూషన్ ప్రారంభం అవుతుందని, రెండో విడత స్పాట్ వ్యాల్యూషన్ ఈ నెల 25వ తేదీ నుండి ప్రారంభమవుతుందని జిల్లా కన్వీనర్, ఆర్ఐఓ తెలిపారు. ఈ స్పాట్ వ్యాల్యూషన్ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ బాయ్స్ జూనియర్ కళాశాలలో జరుగుతుందని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల విడుదల తేదీను తెలియజేస్తామని తెలిపారు.

**స్వగ్రామాలకు తరలివెళ్లిన విద్యార్థులు:**

ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారంతో ముగియడం, గురువారం ఉగాది పండుగ కావడంతో వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులు వెంట స్వగ్రామాలకి తరలి వెళ్లారు. దీంతో బస్సులు, ఆటోలు, బైకులతో రహదారులు రద్దీగా మారాయి.




05ATP18_05ATP18.qxd 19-03-2026 AM 12:17 Page 1



# ఉగాది వేల ఊపందుకున్న పూజాసామాగ్రి కొనుగోలు

- కొనుగోలుదారులతో కిటకిట లాడిన దుకాణాలు



మార్కెట్‌లో పూలు రాశిపోసిన దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, మార్చి 18 ప్రభాతవార్త**

శ్రీపరాభవనామ తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా తాడిపత్రిలో పూజా సామాగ్రి కొనుగోలుకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావడంతో తాడిపత్రి పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సర్కిల్, కూరగాయల మార్కెట్‌లోని దుకాణాలు ప్రజలతో కిటికిటలాడాయి. తాడిపత్రితో పాటు నియోజకవర్గంలో ఉగాది పండుగను ప్రజలంతా ఉత్సాహంగా జరుపుకుంటారు. నూతన వస్త్రాలు కొనుగోలు చేసి తమ ఇళ్లకు రంగులు వేయించుకుంటారు. కూతుర్లు అల్లుళ్ళతో అన్ని ఇళ్లు కళకళలాడుతూ ఉంటాయి. ఈ ఏడాది గ్రామాల్లో పంటలు పూర్తి స్థాయిలో పండకపోయినా ఉగాది పండుగ సందర్భంగా ప్రజలు పెద్దఎత్తున నూతన వస్త్రాలు, పండగ సామాగ్రిని కొనుగోలు చేయడానికి తాడిపత్రికి వచ్చారు. పల్లెల నుంచి వచ్చిన ప్రజలతో తాడిపత్రి పట్టణంలోని వస్త్ర దుకాణాలు, కిరాణా షాపులు, పూజా సామాగ్రి విక్రయాల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. మామిడాకులు, పువ్వులు, అరటి ఆకులు, పండ్లు, తదితర వాటిని కొనుగోలు చేయడానికి ప్రజలు మార్కెట్‌కు పెద్దసంఖ్యలో రావడంతో విపరీతమైన రద్దీ వల్ల సిబి రోడ్డులో వాహనాలు ట్రాఫిక్ జాములో ఇరుక్కుపోయాయి. పోలీసులు కష్టపడి ట్రాఫిక్‌ను క్లియర్ చేయాల్సి వచ్చింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శనం చేసుకునే విధంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. ఉగాది సందర్భంగా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండే విధంగా అధికారులు అన్ని చర్యలు చేపడుతున్నారు.

## తాడిపత్రిలో నవవధువు ఆత్మహత్య

**తాడిపత్రిటౌన్, మార్చి 18 ప్రభాతవార్త**



ఆత్మహత్య చేసుకున్న లక్ష్మీప్రసన్న

తాడిపత్రి రూరల్ పరిధిలోని గన్నెవారిపల్లి కాలనీకి చెందిన నవవధువు లక్ష్మీప్రసన్న తన ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. లక్ష్మీప్రసన్నకు గత నెల 26వ తేదీన కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా నివాసి అయిన విజయ్‌కుమార్‌తో వివాహమైంది. కట్నకానుకుల కింద లక్ష్మీప్రసన్న తల్లిదండ్రులు 22 తులాలు బంగారు ఇచ్చి ఘనంగా వివాహం చేసినట్లు వారు తెలిపారు. ఇవాళ లక్ష్మీప్రసన్న అత్తగారి ఇంటికి వెళ్లాల్సి ఉండగా తన ఇంటిలోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేగింది. లక్ష్మీప్రసన్న తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఫిజియోథెరఫిస్టుగా పనిచేస్తుండేది. విషయం తెలుసుకున్న రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. లక్ష్మీప్రసన్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డించిన దృశ్యం

**యాడికి, మార్చి 18 ప్రభాతవార్త**

యాడికి మండల కేంద్రం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈటే అచ్చన్న 5వ వర్ధంతినిని పురస్కరించుకుని ఆయన జ్ఞాపకార్థం భార్య జ్ఞానక్షమ్మ, పెద్ద కుమారుడు ఈటే జాను, కోడలు దేవమని, మనవళ్లు అభిషేక్, బిట్టు, మనవరాలు ఇంద్రజ కుటుంబసభ్యులు ఆశ్రమంలోని వృద్ధులకు, నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆశ్రమంలోని వృద్ధులకు విందు ఏర్పాటు చేసి స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారు ఈటె జాను కుటుంబసభ్యులకు అభినందనలు తెలిపారు.

## నిత్యావసరసరుకులు పంపిణీ



సరుకులు పంపిణీ చేసిన దృశ్యం

**తాడిపత్రిటౌన్, మార్చి 18 ప్రభాతవార్త**

ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకుని బుధవారం ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని వివేకానంద పాఠశాలలో 40 మంది పేద వృద్ధ మహిళలకు 1200 రూపాయలు విలువ చేసే 20 రకాల నిత్యావసరవస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉగాది, రంజాన్ పండుగలు సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో 40 కుటుంబాలకు నిత్యావసరసరుకులు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రామాంజనేయులు, గౌరవాధ్యక్షుడు గురప్ప, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్, కన్వీనర్ దోగురు శ్రీహరి, ట్రెజరర్ శ్రీరంగయ్య, ఉపాధ్యక్షులు కరుణాకర్, శ్రీనివాసులు, చంద్రశేఖర్, నాగభూషణరావు, సభ్యులు మహబూబ్‌బాషా, సంజీవరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## 7 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

**తాడిపత్రిఅర్బన్, మార్చి 18 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం చుక్కలూరు గ్రామ సమీపంలోని పెన్నానది పక్కన వున్న మామిడితోటలో పేకాట ఆడుతున్న 7 మందిని బుధవారం అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు, తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి ఉత్తర్వుల మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి పేకాట ఆడుతున్న షేక్‌రహీమ్‌బాష అలియాస్ చోటు, జూటూరు రాజన్న, షేక్ ఇమామ్‌బాష, రాగిపాటి అమీర్‌బాష, కె.నారాయణస్వామి, పౌర రామాంజినేయులు, షేక్ మహమ్మద్‌అలీలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 90,150 రూపాయల నగదుతో పాటు ఒక సెల్‌ఫోన్ స్వాదీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## 31లోపు ఆస్తి పన్ను చెల్లిస్తే 50 శాతం వడ్డీ రాయితీ

**తాడిపత్రిటౌన్, మార్చి 18 ప్రభాతవార్త**

తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఆస్తిపన్ను, ఖాళీ జాగా పన్నులు ఈ నెల 31వతేదీలోపు చెల్లిస్తే 50 శాతం వడ్డీ రాయితీ లభిస్తుందని మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ తెలియచేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈ నెల 31వతేదీలోపు ఒకేసారి ఆస్తి పన్ను చెల్లించే వారికి ఈ రాయితీ వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రాకారోత్సవం

**తాడిపత్రిఅర్బన్, మార్చి 18 ప్రభాతవార్త**



ప్రత్యేక అలంకరణలో బుగ్గరామలింగేశ్వరస్వామి

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన బుగ్గరాలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారంనప్రకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాన శివరాత్రిని పురస్కరించుకుని బుగ్గ రామలింగేశ్వర స్వామి, రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు మహేష్‌స్వామి, రవిశర్మ, శంకరయ్యశర్మ, గిరిశర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి ప్రదోష పూజలు, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, దశవిధ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శివపార్వతుల ప్రాకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీపరాభవనామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు.

## దేవాలయాలను సందర్శించిన జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, మార్చి 18 ప్రభాతవార్త**



గాయత్రిమాతను దర్శించుకుంటున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

పట్టణంలోని గాయత్రిదేవి, శివసాయి మందిరం, పొలిమేర పెద్దమ్మతల్లి ఆలయాలను బుధవారం మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి సందర్శించారు. గురువారం ఉగాది పండుగను పురస్కరించుకొని ఆయా దేవాలయాలను వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన ఆలయాల కమిటీ సభ్యులకు తెలియజేశారు.

## మాజీ సిఎం జగన్‌ను కలిసిన వైసిపి నాయకులు

**తాడిపత్రిటౌన్, మార్చి 18 ప్రభాతవార్త**



జగన్‌ను కలిసిన దృశ్యం

తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సిపి సెంట్రల్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తాడిపత్రి వైఎస్ఆర్‌సిపి నాయకులు బుధవారం మర్యాపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి. రాష్ట్ర వాలంటరీ వింగ్ జనరల్ సెక్రటరీ సుంకులమ్మపాలెం హరినాథ్‌రెడ్డి, ట్రైలర్స్ కాలనీ వైఎస్ ఆర్‌సిపి నాయకుడు తేజరెడ్డిలు కలిసి తాజా రాజకీయాలపై చర్చించారు.

## పదవీ విరమణ ఆత్మీయ సన్మానం



ఈసి సుబ్బారెడ్డి దంపతులకు సన్మానించిన మండల కార్యాలయం సిబ్బంది

**నల్లచెరువు,మార్చి 18 ప్రభాతవార్త,**

ఉపాధి హామీ ఈ సీ సుబ్బారెడ్డి పదవి విరమణ సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలో ఇంజనీరుగా సక్రమంగా బాధ్యతలు నిర్వహిస్తూ ఎన్నో అవార్డులు పొందిన సుబ్బారెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శ్రీనివాస రావు. ఉపాధి సిబ్బంది వివిధ శాఖల అధికారులతో సుబ్బారెడ్డిని సత్కరించి ఘనంగా సన్మానించారు. గతంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో గా పని చేస్తూ ప్రస్తుతం ఎంపీడీవో గా ప్రమోషన్ పొంది గాండ్లపెంటలో పనిచేస్తున్న ఎం పీ డీ ఓ రామకృష్ణను కూడా ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీడీ విజయేంద్ర ప్రసాద్, ఏ పి డి శకుంతల, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి,ఎంపీపీ రమణారెడ్డి,గాండ్లపెంట ఎంపీపీ గురుమూర్తి, గాండ్లపెంట ఎంపీడీవో రామకృష్ణ మాజీ మండల కన్వీనర్ దాదం శివారెడ్డి, మాజీ ఎంపీపీ మాబు సాబ్, సీనియర్ నాయకులు నాగభూషణ్ నాయుడు, ఏపీఓలుమంజుల,మరియమ్మ,మంజునాథ్, కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఇబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**ముదిగుబ్బ మార్చి 18 ప్రభాతవార్త**




చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అర్బన్ సిఐ శివరాముడు

మండల కేంద్రంలోని స్థానిక బస్సు షెల్టర్లు బుధవారం మండల ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా ముదిగుబ్బ రాముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవేటు పాఠశాలల యాజమాన్యం సింగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా వేసవ సమయంలో మా ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ కూడలిలో సుమారు మూడు నెలల పాటు ఈ చలివేంద్రం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ముదిగుబ్బ మండలంలో సుదూర ప్రాంతాల నుండి నిత్యం వేలమంది వ్యాపార నిమిత్తం వదులుపకు వస్తూ పోతుంటారని వారికి త్రాగునీరు సౌకర్యం ప్రతిఏటా కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఎండలు విరివిగా ఉన్నందున ప్రజల సౌకర్యార్థం మంచినీటి సౌకర్యం కల్పిస్తూ అందరి దాహార్తిని తీరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభానికి ముదిగుబ్బ సిఐ శివరాముడు రావడం ప్రారంభించడం మాకెంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు మల్లికార్జున రెడ్డి. పి వి ఎస్ స్కూల్ నాయుడు. సాయి స్కూల్ రాధాకృష్ణ. తదితరులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముద్దాయికి 10000 జరిమానా

**ముదిగుబ్బ మార్చి 18 తర్వాత వార్త**

ముదిగుబ్బ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముద్దాయి రామాంజనేయులు అరెస్టు చేయగా బుధవారం కదిరి కోర్టుకు హాజరు ముద్దాయి రామాంజనేయులు కు పదివేల రూపాయలు జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. లారీ డ్రైవర్ రామాంజనేయులు ఏపీడబ్ల్యూడబ్ల్యూ 2278 లారీకి డ్రైవర్ గా పని చేస్తున్నాడని ఇతను మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తుండగా ముదిగుబ్బ పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు రామాంజనేయులు వైఎస్ఆర్ జిల్లా పులివెందుల కాగా అతనిని కోర్టుకు హాజరపరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మద్యం సేవించి లారీ నడిపినందుకు 10000 రూపాయల చరిమానా విధించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు

## దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ



దివ్యాంగులకు బస్‌పాస్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, మార్చి 18 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం నూతనంగా దివ్యాంగ శక్తి పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ప్రారంభించింది. అందులో భాగంగా స్థానిక ఆర్టిసి డిపో ఆవరణలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు టికెట్లు 50 శాతం రాయితీతో కల్పించిన పాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌లు రాష్ట్ర ప్రభుత ం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ప్రజలకు అవసరమైన పథకాలను అందిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వివిఎస్ శర్మ, స్వచ్ఛాంధ్ర రాష్ట్ర కమిషన్ డైరెక్టర్ ఫర్వీన్ భాను, స్థానిక డిపో మేనేజర్, దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చౌడేశ్వరిదేవి ఆలయం హుండీ లెక్కింపు

**అమడగూరు, మార్చి 18 ప్రభాతవార్త**



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

అమడగూరు మండల కేంద్రంలో వెలసిన చౌడేశ్వరిదేవి తేరు జ్యోతి ఉత్సవాల సందర్భంగా బుధవారం అమ్మవారి ఆలయం హుండీని గ్రామస్తుల సమక్షంలో లెక్కింపు నిర్వహించారు. ఇందులో భాగంగా ఒక సంవత్సరానికి గాను 6,79,600 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తంరెడ్డి తెలిపారు. ఈ మొత్తాన్ని అమ్మవారి ఖాతాలో బ్యాంకులో జమ చేయడం జరుగుతుందన్నారు. జరగబోయే అమ్మవారి జ్యోతి ఉత్సవాలకు ఖర్చుల నిమిత్తం నిర్వహిస్తామని రాబోవు రోజుల్లో అమ్మవారి ఆదాయం మరింతగా పెరుగుదల కావాలని ఆలయ అభివృద్ధి చెందాలని ఆలయ ధర్మకర్త పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమడగూరు జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, రాజు, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లచ్చి, దొడ్డ మూర్తి, ఆదినారాయణ, రమణ, శ్రీనివాసులు, మధుసూదన్‌రెడ్డి, పేరవాండ్లపల్లి ఎస్.పాలు, కిష్టప్ప, కాసుల వెంకటరమణ, అమడుగూరు, గుండువారిపల్లి, చీకిరేవులపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథాలయం తనిఖీ చేసిన కార్యదర్శి కమ్మన్న

**ముదిగుబ్బ మార్చి 18 ప్రభాతవార్త**



గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కార్యదర్శి ఖమ్మన్న

మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని అనంతపురం గ్రంథాలయ కార్యదర్శి కమ్మన్న బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయంలో పాఠకులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ముదిగుబ్బ లైబ్రేరియన్ బుజ్జి నాయక్ కు సూచించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పాఠకులతో కాసేపు ఆయన మాట్లాడారు. ఈ గ్రంథాలయంలో చదువుకునే విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపయోగపడే పుస్తకాలు చదువుకునే అవకాశం కల్పిస్తున్నామని వాటిని మీరు సక్రమంగా ఉపయోగించు కోవాలన్నారు. అవునా పాఠకులతో మాట్లాడుతూ మీకు కావలసిన అన్ని పాఠ్య పుస్తకాలు తోపాటు నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం చదువుకునే విద్యార్థులకు కావలసిన మెటీరియల్ను మీ లైబ్రరీలో లభించే విధంగా మేము చర్యలు తీసుకుంటున్నామని ఆసక్తిగల విద్యార్థులు నిరుద్యోగులు ఈ గ్రంథాలయం నుంచి మీకు కావలసిన మెటీరియల్ను తీసుకొని చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పలు రికార్డులను పరిశీలించిన తర్వాత జిల్లా కార్యదర్శి సంతృప్తిని వ్యక్తం చేసినట్లు లైబ్రేరియ నాయక్ తెలిపారు

## ధ్వజ స్తంభం నిర్మాణానికి విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళాలు అందజేస్తున్న పో రెడ్డి కుటుంబ సభ్యులు,

**నల్లచెరువు మార్చి ,18 ప్రభాతవార్త**

మండల లోని సీతారాముల గుడి పునర్నిర్మాణం జరుగుతున్న సందర్భంగా దాతల సహాయంతో పెద్ద ఎత్తున నూతన రూపురేఖలతో అభివృద్ధికి నోచుకుంటూ ఉందని తమ వంతు స్వామివారికి గుడి ధ్వజస్తంభంకు విరాళాలు అందజేసిన పోరెడ్డి పుల్లారెడ్డి, నారాయణమ్మ వీరి జ్ఞాపకార్థం కుమారులు పోరెడ్డి శంకర్ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు అందరూ కలిసి ధ్వజ స్తంభం నిర్మాణానికి విరాళాలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు,ఈ విరాళాలు స్వీకరణలో. నరసింహారెడ్డి, పద్దచూరి నగేష్ కుమార్, వేమయ్య. కేసి వెంకటనారాయణ. తలారి వినోద్, లక్ష్మీనారాయణ, ఎల్లప్ప పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించిన విజన్ విద్యార్థి ఇషానారెడ్డి

**యాడికి, మార్చి 18 ప్రభాతవార్త**

జవహర్ నవోదయ విద్యాలయ సమితి నిర్వహించిన 6వ తరగతి ప్రవేశ పరీక్షలో యాడికి పట్టణానికి చెందిన గంగశేఖర్‌రెడ్డి కుమార్తె ఇషానారెడ్డి 93.75 మార్కులతో నవోదయ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి అడ్మిషన్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఇషానారెడ్డిని విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ అభినందించారు. అలాగే కుమార్తెను ఎంతగానో ప్రోత్సహించిన గంగశేఖర్‌రెడ్డిని సన్మానించారు. నవోదయ ప్రవేశ పరీక్షలో దాదాపు పది మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులను సాధించినప్పటికీ సీట్లు తక్కువగా ఉన్నందున అడ్మిషన్ పొందలేకపోయారని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం అమర్, శేఖర్, కోటి, విజన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌పి



ఎస్‌పి సతీష్‌కుమార్

**అమడగూరు, మార్చి 18 ప్రభాతవార్త**

అమడుగూరు పోలీస్‌స్టేషన్‌ను బుధవారం శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో వున్న కేసులు లోక్‌అదాలత్‌లో రాజీ అయ్యే విధంగా పరిష్కరించాలన్నారు. అలాగే మండలంలో ఉన్న రౌడీషీటర్లను గుర్తించి వారిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మంచి మార్పును తీసుకురావాలన్నారు. ముఖ్యంగా గ్యాంబ్లింగ్, మట్కా, కర్ణాటక నుండి మద్యం సరఫరా వంటివి అరికట్టాలన్నారు. బాల్య వివాహాలు, ఫోక్సో కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వివిధ సమస్యలపై స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి విజయ్‌కుమార్, నల్లమాడ సిఐ ఎస్.శ్రీనివాసులు, ఆమడుగూరు ఎస్ఐ గోపాలకృష్ణ, ఓడిసి ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ



నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**నల్లమాడ మార్చి 18 ప్రభాతవార్త**

ఉగాది పర్వదినం, రంజాన్ మాసం పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులు, కేజీబీవీలు పనిచేసే దిన సరి కూలీలకు టిడిపి మైనార్టీ నాయకులు సలాం ఖాన్ ఆధ్వర్యంలో బుధవారం 40 కుటుంబాలకు చీరలు, గోధుమపిండి, నూనె, బెల్లం తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సలాం ఖాన్ మాట్లాడుతూ హిందువులకు పవిత్రమైన ఉగాది, రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులకు, పంచాయతీ కార్యాలయంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు సహాయం చేయడంతో ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దాదా,మండల కన్వీనర్ మైలే శంకర, రషీద్ ఖాన్, బయలు రామచంద్ర, బుట్టి నాగభూషణం నాయుడు, అరవింద్, మస్తాన్, పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టెక్‌లో ఘనంగా కళాశాల వార్షికోత్సవ వేడుకలు



కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల చైర్మన్ రమేష్‌రెడ్డి, తదితరులు

**తాడిపత్రిరూరల్, మార్చి 18 ప్రభాతవార్త**

తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాల 16వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చార్టెడ్ అకౌంట్ మధుసూదన్‌గుప్తా, కళాశాల చైర్మన్ రమేష్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార ్యక్రమంలో రమేష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ఏ పని అయినా కష్టంతో కాకుండా ఇష్టంతో చేయాలన్నారు. కళాశాలకు అటానమస్ రావడానికి దోహదపడిన అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఒక ప్రతిభ వుంటుందని దానిని తెలుసుకుని ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలను ఉన్నత శిఖరాలకు చేర్చిన అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. అకడమిక్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు, అధ్యాపకులకు ట్రోఫీలు అందచేశారు. మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులు గోల్డ్ మెడల్స్ అందచేశారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక కార ్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇవి సుబ్బారెడ్డి, డైరెక్టర్లు నిహారిక, షాలిని, డైరెక్టర్ నటరాజేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## యల్లనూరులో రైతన్న మీకోసం కార్యక్రమం




అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యల్లనూరు, మార్చి 18 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఎం.సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పంచ సూత్రాలు అయిన అగ్రిటెక్, డిమాండ్ ఆధారిత పంటలు, నీటి భద్రత, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు, వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు. అంతే కాకుండా రాబోయే ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ సూచనలను ముందస్తుగా తెలియచేయడం వలన రైతులు పంటల సాగు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విత్తన గుళికలు, విత్తన బంతులు, డ్రాట్ ప్రూఫ్ మోడల్స్, మల్టీ క్రాపింగ్ మోడల్స్ వంటి పద్ధతుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డి. రామాంజనేయులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, ఏఇఒలు మధుకుమార్, ప్రణతి, రైతులు పాల్గొన్నారు.

## టిడిపి నుంచి వైసీపీలోకి చేరిన చిగిచెర్ల ఎల్లారెడ్డి



చిగిచెర్ల ఎల్లారెడ్డికి పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి.

**అనంతపురం రూరల్, మార్చి 18 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గం రూరల్ మండలం మన్నీల గ్రామానికి చెందిన టిడిపి పార్టీకి చెందిన కార్యకర్త చిగిచెర్ల ఎల్లారెడ్డి టీడీపీ ని వీడి వైస్సార్సీపీ లోకి రావడం తో ఆయన కు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలం కన్వీనర్ 2 గోవింద్ రెడ్డి, నాయకులు ఆదిశేషయ్య, నాగేంద్ర రెడ్డి, జయచంద్రారెడ్డి, సాయినాథ్ రెడ్డి, సుధాకర్ యాదవ్, శంకరయ్య, పురుషోత్తం, వలయ్య తదితరులు ఉన్నారు

03ATP18_03ATP18.qxd 19-03-2026 AM 12:38 Page 1



## ఉపాధ్యాయుల సీనియారిటీ (సబ్జెక్టుల వారీగా) తాత్కాలిక జాబిత

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త

ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయుల సీనియారిటీ (సబ్జెక్టుల వారీగా) తాత్కాలిక జాబితా ప్రచురణ, అభ్యంతరాలు స్వీకరణ. పాఠశాల విద్యాశాఖ సంచాలకులు వారి ఆదేశాలు మేరకు జిల్లా విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరి షత్, మండల పరిషత్, మున్సిపాలిటీలు, మున్సిపలల్ కార్పోరేషన్‌లలో పని చేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యా యుల/పాఠశాల సహాయకులు/ప్రధానోపాధ్యాయులు సీనియారిటీ (సబ్జెక్టుల వారిగా) జాబితాను ఉపాధ్యాయ సమాచా ర వ్యవస్థ (టిఐఎస్) ఆధారంగా రూపొందించబడినది. ఈ జాబితాలు సంబంధిత జిల్లా విద్యాశాఖ డిఇఓఅనం తపురం. బ్లాక్‌స్పోట్.కాం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని డిఇఓ ప్రసాద్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

**అభ్యంతరాలు స్వీకరణ :** సీనియరాఇటీ జాబితాపై ఎవరైనా అభ్యంతరాలు కలిగి ఉంటే (ఈ నెల 24లోపు) అన్ని పని దినములలో మాత్రమే వాటిని ఉమ్మడి జిల్లా విద్యాశాఖ కార్యాలయం, అనంతపురంలో సాయంత్రం 5:00 గంటలలోపు సమర్పించవలెను.

అభ్యంతరాల సమర్పణకు అవసరమైన వివరాలు : అభ్యంతరం చేసే ఉపాధ్యాయుడి పూర్తి పేరు, హోదా, చరవాణి నెం.ట్రెజరి ఐడి సంబంధిత వివరాలు. సీనియారిటీ జాబితాలో తప్పిదం ఎక్కడ ఉందో స్పష్టంగా పేర్కొనాలి. ఆధారాలు లేదా సంబంధిత సాక్ష్యాలు జత చేయాలి, లేని యెడల తిరస్కరించబడును.

**ముఖ్యమైన సూచనలు :** గడువు తర్వాత అందిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొనబడవు. ఫిర్యాదుల పరిష్కార కమిటీ అభ్యంతరాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకొని సంబంధిత ప్రధానోపా ధ్యాయులు/ఉపాధ్యాయులకు తెలియజేయడం జరుగుతుంది. మరిన్ని వివరాలకు సంబంధిత జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించవలెను. జిల్లా విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పోరేషన్లలో పని చేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల/పాఠశాల సహాయకులు/ప్రధానోపాధ్యాయులు వారు అప్‌లోడ్ చేసిన టిఐఎస్ వివరముల కాపిని డౌన్‌లోడ్ చేసుకొని సంబంధిత ఉప విద్యాశాఖాధికారి/మండల విద్యాశాఖాధికారి/ప్రధా నోపాధ్యాయుల వారికి 03 సెట్లను ధృవీకరించి ఇవ్వవలెను అని తెలియచేయడమైనది.

## అనంత జిల్లాలో అరటి రైతులను ఆదుకోవాలి

### - 21న తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా - జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున పిలుపు



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ..అనంతపురం జిల్లాలో దాదాపు 40 వేల ఎకరాలలో అరటిపంటను అధిక పెట్టుబడులు పెట్టి గణనీయంగా సాగు చేస్తున్నారు. గతంలో మన రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాలకు ఎగుమతి అవుతున్నదని. అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్, యుద్ధం కారణంగా ఎగుమతులు నిలిచిపోయి, అరటి ధరలు రోజురోజుకు పతనం అవుతున్నాయని యుద్ధం ప్రారంభానికి ముందు ఒక టన్ను 20 నుండి 25 వేల వరకు పలికిన ధరలు నేడు పదివేల రూపాయల కూడా రైతుకు దక్కడం లేదు. యుద్ధ బూచిని చూపించి వ్యాపారస్తులు రైతుల నుండి అతి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. అరటి ధరలు గణనీయంగా పడిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు ఈ నేపథ్యంలో రైతుకు మంచి ధర లభించేలా రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని. వెంటనే ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులు అరటి వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించి ధరలు పడిపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, అరటి పంటకు తన్నుకు ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేసే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జరిగే ఈ ధర్నాను రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి నీలపాల రామకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు నాగేష్, గోపాలకృష్ణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ కోసం ఐక్య ఉద్యమాలు చేద్దాం - అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త

పేద ప్రజల అభివృద్ధికి సేవలు చేస్తున్న ఆర్డీటీ కోసం ఐక్య ఉద్యమాలు చేస్తామని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి పేర్కొన్నారు. బుధవారం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం దగ్గర సాకే హరి విలేకరులతో మాట్లాడారు.

కరువు జిల్లాలు కల్ప వృక్షం లాంటి ఆర్డీటీని లేకుండా చేయాలనుకోవడం బాధాకరమన్నారు. విద్య వైద్యం ఉపాధి వ్యవసాయ క్రీడా రంగాల్లో ఈనలేని సేవలు చేసిన ఆర్డీటీని ప్రజలు మర్చిపోలేరన్నారు. కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధులు రాకుండా అడ్డుకోవడానికి వ్యతిరేకిస్తూ ఇప్పటికే పలు విధాలుగా ప్రజా ఉద్యమాలు చేపట్టామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు ఆర్డీటీ ఎఫ్‌సిఆర్ఏ పట్ల మాయ మాటలు చెప్పి తప్పించుకోవడం మంచిది కాదన్నారు. ప్రజా ఉద్యమాల తాకిడి తట్టుకోలేనప్పుడు మాత్రమే పార్లమెంటు, అసెంబ్లీ లో ఆర్డీటీ ప్రస్తావన తేవడంలో అర్థం లేదన్నారు. పైగా కేంద్ర మంత్రులు రాష్ట్ర ముఖ్యమంత్రితో ఫోటోలు తీసుకొని ఆర్డీటీ పట్ల కపట ప్రేమ ప్రదర్శించడం భావ్యం కాద``న్నారు. లక్షలాదిమంది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఆర్డీటీ ని కాపాడుకోవాలంటే రాజకీయ పార్టీలు, కుల, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక అభ్యుదయవా దులు, ఆర్డీటి అభిమానులు ఐక్య ఉద్యమాలు తప్పనిస రిగా చేయాలన్నారు. ఆర్డీటీ అఖిలపక్ష కమిటీ తీసుకునే ఉద్యమ కార్యాచరణలో ఆర్డీటీని సాధించుకునే వరకు పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు సుగామంచి శ్రీనివాసులు, శిరీషాల మల్లికార్జున, మారెన్న, మోహన్, జంపయ్య, సుధాకర్, బాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పప్పూరు రామాచార్యులు 54వ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి !


ఆహ్వాన పత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త

పప్పూరు రామాచార్యులు స్మారక కమిటీ సభ్యులు హెచ్.నాగ లింగయ్య, డాక్టర్ నానీల నాగేంద్ర, తోట నాగరాజు, సాకే భాస్కర్ పప్పూరు రామాచార్యులు వర్ధంతి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్‌లో బుధవారం విడుదల చేశారు. రాయలసీమ ప్రముఖుడు, స్వాతంత్ర సమరయోధుడు, శ్రీ బాగ్ ఒడంబడికలో రాయలసీమకు ప్రాతినిధ్యం వహించిన ప్రముఖులలో ఒకరు. 1926లో శ్రీ సాధన పత్రిక స్థాపించి ప్రజలలో రాజకీయ సామాజిక అంశాలపై అవగాహన కల్పించిన మహోన్నత వ్యక్తి పప్పూరు రామాచార్యులు. అనంతపురం జిల్లాలో గ్రంధాలయ ఉద్యమంతోపాటు, సాహిత్య సాంస్కృతిక రంగాలలో విశేష కృషి చేసిన మహనీయులు అనంతపురం పట్టణ మున్సిపల్ చైర్మన్‌గా విశిష్ట సేవలు అందించారు. స్వాతంత్ర ఉద్యమంలో మద్యపాన నిషేధము, ఖద్దరు వస్త్రధారణ, హరిజనోద్ధరణ, గ్రామ పరిశుభ్రత మొదలైన కార్యక్రమాలలో ప్రజలని చైతన్యవంతులు చేసిన స్ఫూర్తి ప్రదాత పప్పూరు రామాచార్యులు 54 వర్ధంతి సందర్భంగా ఈనెల 21న శనివారం ఉదయం 10 గంటలకు పప్పూరు రామాచార్యులు విగ్రహం అనంతపురం పట్టణంలోని జడ్జి బంగ్లా ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పుష్ప మాలాలంకరణ కార్యక్రమం ఉంటుంది. కావున అనంతపురం పట్టణ ప్రజలు, కవులు, కళాకారులు, మేధావులు పప్పూరు రామాచార్యులు అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు హాజరై 54వ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పప్పూరు రామాచార్యులు స్మారక కమిటీ సభ్యులు హెచ్ నాగ లింగయ్య డాక్టర్ నానీల నాగేంద్ర, తోట నాగరాజు, సాకే భాస్కర్ ఒక ప్రకటనలో కోరారు.

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత


రంజాన్ తోఫాలను పంపిణీ చేస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 18 ప్రభాతవార్త

పవిత్ర రంజాన్‌మాసాన్ని పురస్కరించుకుని నగరంలోని 16వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పంపిణీ చేశారు. డివిజన్ కన్వీనర్ సుఖేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేదలకు రంజాన్‌తోఫాలను అందించారు. సేవా తత్వానికిప్రతీక అయిన రంజాన్ పర్వదినంను పేదలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ మహ్మద్ వసీం, బిసి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్, క్రిష్టియన్ మైనార్టీ సెల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, ప్రచార విభాగం నగరాధ్యక్షులు కేశవరెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శి ఖాజా, నాయకులు దాదు, రఫీ, బాషా, జీలాన్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య సురభి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ


నిత్యావసర వస్తువులను అందిస్తున్న నిత్య సురభి ట్రస్ట్ చైర్మన్

అనంతపురం సిటీ, మార్చి 18 ప్రభాతవార్త

నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10 కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ట్రస్ట్ కార్యాలయంలో చైర్‌పర్సన్ నిర్మలా మురళీ ఉపాధ్యక్షులు కవీన్ ఆదిత్య ఆధ్వర్యంలో 10 కుటుంబాలకు అవసరమైన 22 రకాల నిత్యావసర సరుకులను ఈ సందర్భంగా అందజేశారు. పేదలు కూడా ఉగాది పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలన్న సంకల్పంతో ట్రస్టు సభ్యులు అనిత కుటుంబ సభ్యుల సహకారంతో వీటిని అందించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

## దామోసదర సంజీవయ్య కాలనీ వాసులకు నీరు, కరెంట్ కట్ చేసిన వారిపై చర్యలు తీసుకోండి

### - కలెక్టర్‌కు విన్నవించిన ఎమ్మార్పిఎస్ నేతలు


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి సర్వే నంబర్ 1948లో గల దామోదరం సంజీవయ్య కాలనీకి కరెంటు, నీళ్ల కట్ చేయించిన ఎండిఐ, ఎఈని వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. దామోదరం సంజీవయ్య కాలనీలో బడుగు, బల హీనవర్గాలు 85 మంది నివాసం ఉంటున్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బీసీ ఆర్దాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ సూరి, సీఎం నరసింహులు, దొడ్డప్ప, నాగరాజు, వేస్తా నారాయణస్వామి, వడ్డే రవి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఉగాది రంజాన్ సంబరాలు



ఉగాది, రంజాన్ వేడుకలను నిర్వహిస్తున్న సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులోని సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఉగాది, రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, ప్రిన్సిపాల్ జి.లావణ్య రామ్ ముందుగా అందరికి ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వసంతంలో వచ్చే తొలి మాసం చైత్రం, బ్రహ్మ సృష్టి ఆరంభించినది ఈ చైత్ర శుద్ధ పాడ్యమినాడే అంటోంది. బ్రహ్మపురాణం ఆదే యుగాది అన్నీ తొలిగా వచ్చే రోజే తెలుగువారి తొలిపండగ ఉగాది! విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం అందరు కలిసి ఉగాది వచ్చడిని చేసి షడ్రుచులు మానవ జీవితానికి ప్రతీకగా చెబుతూ సాంప్రదాయ దుస్తులు ధరించి జ్యోతిషశాస్త్రం యొక్క ప్రాముఖ్యతను అందరు తెలుసుకోవడం జరిగింది. అలాగే ముస్లింలు జరుపుకునే పవిత్రమైన పండుగ రంజాన్. దీన్ని ఈద్ అని ఈద్ ఉల్ ఫితర్ అని కూడా అంటారని తెలిపారు. రంజాన్ నెల అంత ఉపవాస దీక్షలు ఉండి చివరిరోజు చంద్ర దర్శనంతో షవ్వాల్ నెల మొదలవుతుందని ఆ మరునాడు పెద్ద యెత్తున పండుగ జరుపుకుంటారని చెప్పారు.అలాగే పాఠశాలలో విద్యార్థులందరూ ప్రత్యేక ప్రార్ధనలు చేయడం జరిగింది. పాఠశాలలో ఉగాది, రంజాన్ వేడుకలను నిర్వహిస్తూ కుల మతాలకు అతీతంగా సోదర భావంతో కలిసి ఐక్యమత్యంగా ఉండాలని చెప్పడం జరిగింది. చివరగా మరొకసారి ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## హలో బిసి చలో ఢిల్లీ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

అనంతపురం కల్చరల్, మార్చి 18 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసిన జనగణన ఫార్మేట్‌లోని సుదీర్ఘ ముప్పై మూడు అంశాల ప్రశ్నావళిలో 12వ కాలంగా ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గం అని మాత్రమే ఉన్నాయని, తప్పనిసరిగా వాటితో పాటు ఓబీసీ వర్గ కాలంను చేర్చి, ఓబీసీలకు సామాజిక న్యాయాన్ని చేకూర్చాలంటూ అనంతపురం జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో హలో బీసీ హలో బీసీ చలో ఢిల్లీ పోస్టర్లు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు విబి భాస్కర్ బాబు మాట్లాడుతూ.. అనేక దశాబ్దాలుగా జాతీయస్థాయిలో ఓబీసీ సంఘాల పోరాటాల విజయంగా, ఈసారి జరిపే జనగణనతో పాటే సమగ్ర కులగనన జరిపేందుకు కేంద్రమండలి ఆమోదించడం ఓబీసీ సమాజం ఆక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు ఎస్ఆర్ నాగభూషణం, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ గౌడ్, జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు కేశవకుమార్, టౌన్ ప్రెసిడెంట్ భరత్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకత, కృషి విజయానికి దోహద పడుతాయి

### - ఏడిసిఏ కోశాధికారి మురళీ కృష్ణ



శిక్షణకు హాజరైన అంపైర్ స్కోరర్లతో ఏడిసిఏ ప్రతినిధులు

అనంతపురం సిటీ, మార్చి 18 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు పారదర్శకతతో పాటు కృషి ఉంటే విజయానికి దోహదపడుతాయని ఏడిసిఏ కోశాధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఏడిసిఏ ఆధ్వర్యంలో బుధవారం అంపైర్ల వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, కోశాధికారి మురళీకృష్ణ, సంయుక్త కార్యదర్శి సర్దార్, కౌన్సిలర్ అన్సార్‌ఖాన్‌లు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణ మాట్లాడుతూ.. ఏప్రిల్‌లో జరగనున్న ఏపిఏ ప్యానల్ వర్క్‌షాప్, పరీక్షకు అర్హత సాధించేందుకు ఐదుగురు సభ్యులను ఎంపిక చేయడమే ఈ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి ఒక్కరు అంపైరింగ్ చట్టాలపై పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతిభావంతులైన అంపైర్లను గుర్తించి వారిని ఉన్నతస్థాయికి చేర్చడమే ఈ వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అంపైర్ల సంఘం అధ్యక్షులు జోసెఫ్, ఏడిసిఏ మాజీ కార్యదర్శి మధు ఆచారి, సీనియర్ అంపైర్లు బాలసుబ్రమణియన్, మహేష్, అక్కులప్పలు పాల్గొన్నారు.

## కిమ్స్ సవేరాలో అరుదైన కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్స



వివరాలు వెల్లడిస్తున్న కిమ్స్ సవేరా వైద్యులు

అనంతపురం సిటీ, మార్చి 18 ప్రభాతవార్త

నగరంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రిలో 57 ఏళ్ల మహిళకు అరుదైన కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు ఇఎన్‌టి సర్జన్ డా.రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. కిమ్స్ సవేరా ఆసుపత్రిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. నగరానికి చెందిన 57 ఏళ్ల మహిళ వినికిడి సమస్యతో కిమ్స్ సవేరాను సంప్రదించి ఒదన్నారు. గతంలో ఆమె వినికిడి యంత్రాలు ఉపయోగించినా ప్రయోజనం లేకపోవడంతో కిమ్ సవేరా వైద్యులు కాక్క్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్స అవసరమని సూచించారన్నారు. ఇటీవల శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేశామన్నారు. సాదారణంగా కాక్క్లియర్ ఇంప్లాంట్ చిన్న పిల్లలతోపాటు వయస్సుతో సంబంధం లేకుండా పెద్ద వారికి కూడా చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు. రాయలసీమలోనే 57 ఏళ్ల వయస్సులో ఇలాంటి శస్త్ర చికత్స చేయడం తొలిసారి అని ఆయన పేర్కొన్నారు.

## ఎంఎస్ఎంఈ ప్రమోషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అవగాహన


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, మార్చి 18 ప్రభాతవార్త

నగరంలోని సప్తగిరి సర్కిల్ వద్దలో అలెగ్జాండర్ హోటల్ ఎంఎస్ఎంఈ ప్రమోషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ఎంఎస్ఎంఈ ప్రమోషన్ అండ్ అవేర్‌నెస్ ప్రోగ్రాంను చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, కొత్త వ్యాపారాలను ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు ఎంఎస్ఎంఈ సిసి ఛైర్మన్ దేవరాజ్ ఎంఎస్ఎంఈ పిసి ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ చౌడికి కృష్ణ, ఎంఎస్ఎంఈ రంగ అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, వ్యాపార అవకాశాలపై విశేషంగా వివరించారు. యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని, అందుబాటులో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ పథకాలపై, బ్యాంకుల ద్వారా రుణాలు పొందే విధానం, ఆర్థిక సహాయం, ఆధునిక యంత్రాలు, టెక్నాలజీ వినియోగంపై మార్గదర్శకత్వం, మార్కెటింగ్, బ్రాండింగ్, ఎగుమతుల అవకాశాలపై అవగాహన కల్పించారు.

## బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి : సాకేనరేష్

అనంతపురం కల్చరల్, మార్చి 18 ప్రభాతవార్త

బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ధర్మవరంలో సత్యసాయి జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ హాజరై మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని బీసీ కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేసిందని బీసీల రక్షణ చట్టం అమలు చేయలేదని, బీసీ కులాలకు ఫెడరేషన్లు ఏర్పాటు చేసి పవర్స్ లేని పదవులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యోగులకు ప్రమోషన్లు, రిజర్వేషన్లు కల్పించాలని, జనగననతో పాటు బీసీల కులగణన చేయాలని డిమాండ్ చేశారు.

కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రభుత్వా నికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్, ట్రెజరర్ కిషోర్, జిల్లా అధ్యక్షుడు మేకల రామాంజినేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, మురళి, గంగాద్రి, నారాయణస్వామి, వెంకటేశు, రంగస్వామి, కామన్న, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ పరస్పర స్నేహభావం, సహనానికి ప్రతిగా నిలుస్తుంది

### - కదిరిలో పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

### - ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ


ఎస్పీకి స్వాగతం పలుకుతున్న మైనార్టీ నాయకులు


ఇఫ్తారు విందులో పాల్గొన్న జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

కదిరి, మార్చి 18 ప్రభాతవార్త

రంజాన్ పండుగ పరస్పర, స్నేహభావం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం కదిరి పోలీసుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమా నికి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, డిఎస్పీ శివనారా యణ స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ స్వయంగా ముస్లిం లు ఏర్పాటు చేసిన ఇఫ్తారు విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు పోలీసులు ఇంత పెద్ద ఎత్తున ఇఫ్తారు విందు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మత సామరస్యానికి ఈ రంజాన్ పండుగ నిలు స్తుందని, ఈ పండుగను అందరూ సోదర, సోదరీ భావంగా సంతోషంగా జరవుకో వాలన్నారు. క్రమశిక్షణ, ద్రాతుత్వానికి నిలువుటద్దమని పేర్కొన్నారు. ఇఫ్తారు విందు అనంతరం జిల్లా ఎస్పీకి ముస్లిం మైనార్టీ సోదరులు దుశ్శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు డివి.నారా యణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, నాగేంద్ర, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

**రే.క.నెం.48/2026**
**తేది:19-03-2026**

**గ్రామ పంచాయతీ కార్యాలయము**
**ఉరవకొండ, అనంతపురం జిల్లా**

## సీల్డ్ టెండర్లు వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఉరవకొండ గ్రామ పంచాయతికి చెందిన ప్రతిఫలమిచ్చు వ్యాపారములపై 2026-27 సంవత్సరమునకు అనగా 01.04.2026 నుండి 31.03.2027 వరకు సుంకం వసూలు చేసుకొను హక్కులకు ఉరవకొండ గ్రామ పంచాయతీ వారి గెజిట్ నోటిఫికేషన్‌లోని నియమ నిబంధనల మేరకు సీల్డ్ టెండరు పద్ధతిన వేలములను 25.03.2026వ తేదీన బుధవారము ఉదయము 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు మాత్రమే పంచాయతీ కార్యదర్శి గారిచే గాని లేక ఆయన అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ కవర్ టెండర్లు స్వీకరించబడును. రాబడిన సీల్డ్ టెండర్లను అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో తెరువబడును మరియు గ్రామ పంచాయతికి అవసరమైన రెండవ పట్టిక యందు చూపబడిన సామానులు సప్లయ్ చేయుటకు ఆసక్తి కలిగిన వారిచే ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు సీల్డ్ కవర్ టెండర్లు స్వీకరించబడును. రాబడిన సీల్డ్ టెండర్లను అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో తెరువబడును. సీల్డ్ టెండర్లు దాఖలు చేయదలచిన వారు దిగువ తెలిపిన వివరములకు ఎదురుగా కనబరచిన టెండరు ధరావత్తు మొత్తమును గ్రామ పంచాయతీ కార్యాలయము నందు కేవలం నగదు రూపమున మాత్రమే చెల్లించి రశీదుని టెండరుకు జతపరచవలెను. ధరావత్తు చెల్లించని మరియు సకాలంలో రాని టెండర్లు తిరస్కరించబడును. ఏలాంటి కారణము లేకనే టెండరు వాయిదా వేయుటకు లేక రద్దు పరచుటకు పంచాయతీ కార్యదర్శికి సర్వాధికారము కలదు. వేలం టెండర్లు గ్రామ పంచాయతీ ఆమోదమునకు లోబడి యుండును. మిగతా వివరములు కార్యాలయము పని వేళలందు విచారించి తెలుసుకొనవచ్చును.

### సీల్డు టెండర్లు వేయవలసిన వాటి వివరములు - 1

| వ నెం | వివరములు | కనీస టెండరు ధరావత్తు రూ/- | అనుభవించుకొను హక్కు కాలము |
|---|---|---|---|
| 1. | దినసరి మార్కెట్టు నందు అమ్ముకొను వారి నుండి రుసుము వసూలు చేయు హక్కు | 1,00,000/- | 01-04-2026 నుండి 31-03-2027 |
| 2. | మేకలు, గొర్రెల మార్కెట్టు నందు రుసుము వసూలు చేయు హక్కు | 1,00,000/- | 01-04-2026 నుండి 31-03-2027 |
| 3. | పంచాయతీ బస్టాండు నందు రుసుములు వసూలు చేసుకొను హక్కు (స్వంత ఊరి లారీలు, ట్రక్కులు మరియు ట్రాక్టర్లు మినహాయించి) | 1,00,000/- | 01-04-2026 నుండి 31-03-2027 |
| 4. | కసాయి అంగళ్లు | 1,00,000/- | 01-04-2026 నుండి 31-03-2027 |
| 5. | ఫ్లష్ అవుట్ పాయిఖానా నందు రుసుము వసూలు చేయు హక్కు | 1,00,000/- | 01-04-2026 నుండి 31-03-2027 |

### సీల్డు టెండర్లు వేయవలసిన వాటి వివరములు - 2

| వ నెం | వివరములు | కనీస టెండరు ధరావత్తు | అనుభవించుకొను హక్కు కాలము |
|---|---|---|---|
| 1. | ప్రజారోగ్య సామాగ్రి సప్లయి చేయుటకు | రూ.1,000/- | 01-04-2026 నుండి 31-03-2027 |
| 2. | బ్లీచింగ్ పౌడరు మరియు ఫినాయిల్,పొడి సున్నము మెలాథిన్ సప్లయ్ చేయుటకు | రూ.1,000/- | 01-04-2026 నుండి 31-03-2027 |
| 3. | ప్రజారోగ్య సిబ్బందికి కొబ్బెర నూనె మరియు సబ్బులు సప్లయి చేయుటకు | రూ.1,000/- | 01-04-2026 నుండి 31-03-2027 |
| 4. | స్టేషనరీ సప్లయి చేయుటకు | రూ.1,000/- | 01-04-2026 నుండి 31-03-2027 |
| 5. | సిబ్బందికి పాదరక్షలు సప్లయి చేయుటకు | రూ.1,000/- | 01-04-2026 నుండి 31-03-2027 |
| 6. | సిబ్బందికి యూనిఫారం గుడ్డలు సప్లయి చేయుటకు | రూ.1,000/- | 01-04-2026 నుండి 31-03-2027 |
| 7. | రక్షిత మంచినీటి సరఫరా పథకముల యొక్క మోటారు రివైండింగ్ చేయుట | రూ.1,000/- | 01-04-2026 నుండి 31-03-2027 |
| 8. | వీధి విద్యుత్ దీపములు మరియు సామాగ్రి సప్లయి చేయుటకు | రూ.1,000/- | 01-04-2026 నుండి 31-03-2027 |

### టెండరు షరతులు (కండీషనులు)


1. సీల్డ్ టెండర్లు నందు పాల్గొను వారు టెండరు మొత్తమును గ్రామ పంచాయతీ కార్యాలయము నందు చెల్లించి రశీదును టెండరుకు జతపరచి మాకు సకాలంలో అప్పగించి టెండర్లులందు పాల్గొన వలయును.
2. సీల్డ్ టెండరు నందు పాల్గొనదలచిన వ్యక్తి ఆ గ్రామ పంచాయితి వ్యక్తి అయి వుండవలయును.
3. గ్రామ పంచాయతికి ఏ విధమైన పన్నులు, ఇతర బకాయిలు ఉన్ననూ అట్టివారు టెండరులో పాల్గొనుటకు అనర్హులు.
4. సీల్డ్ టెండరు వేలములను ఐటం వారీగా నిర్వహించబడును. ఐటంల వారీగా మాత్రమే టెండరుదారులు పాల్గొనవలయును.
5. సీల్డ్ టెండరు నందు హెచ్చు టెండరుదారునిగా నిలిచిన వారు సీల్డ్ టెండర్లు నిర్వహించిన రోజు సాయంత్రం 5.00 గంటల లోపల టెండరు పూర్తి మొత్తమును చెల్లించవలయును. అట్లు చెల్లించని యెడల అతను సీల్డ్ టెండరు మొత్తము గ్రామ పంచాయతీ వారికి కట్టలేదని భావించి రెండవ టెండరుదారునిచే మొదటి టెండరు పాడిన మొత్తమును చెల్లించుకొని అతని పేరున టెండరు ఖాయం చేయబడును. రెండవ టెండరుదారుడు కూడా అదే మొత్తమును అదే సమయమునకు కట్టని యెడల మూడవ టెండరుదారునికి అదే సమయానికి అదే మొత్తమును చెల్లించుకొని ఖాయం చేయబడును. మూడవ టెండరుదారుడు కూడా కట్టలేని పక్షంలో ముగ్గురి టెండరు డిపాజిట్లును దండు క్రింద జమ చేసుకొని మరలా టెండరు వేయబడును. టెండరు వేయబడు తేదీ మరలా అనౌన్స్‌మెంటు ద్వారా తెలియజేయబడును.
6. హెచ్చు సీల్డ్ టెండరుదారుడు వేలమును పంచాయతీ వారు ఖాయపరిచిన తరువాత సబ్ రిజిస్టరు వారు నిర్ణయించిన స్టాంపు ఫీజు 3% శాతము చెల్లించి అగ్రిమెంటుపై సంతకము చేసి ఇవ్వవలయును. అట్లు చెల్లించని వారికి టెండరు ఖాయపరచబడదు.
7. గ్రామ పంచాయతీ వారి ఉత్తర్వులు తీసుకొని మరియు అగ్రిమెంటు రూపములో వ్రాత మూలకముగా వ్రాసి ఇచ్చిన తరువాత లీజుదారుడు 01.04.2026 నుండి 31.03.2027 వరకు వసూలు చేసుకొను హక్కు కలిగి యుండును.
8. ఐటం టెండరుదారుని తప్ప మిగతా వారిని టెండరులకు అనుమతించబడదు.
9. మీకు కేటాయించిన 01.04.2026 నుండి 31.03.2027 తేదీ వరకు దినములలో జరుగు బందులకు మరియు తాత్కాలికముగా జరుగు సమ్మెలకు పంచాయతీ వారికి సంబంధము లేదు.
10. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతీ వారు ఖాయము చేసినట్లు ఉత్తర్వులు ఇచ్చిన తరువాతనే దానిని లీజుకు స్వాధీనము చేసుకొనుటకు అర్హత ఉండును.
11. సీల్డ్ టెండరు రద్దు పరచుటకు మరియు వాయిదా వేయుటకు గ్రామ పంచాయితికి సర్వ హక్కులు గలవు.
12. సీల్డ్ టెండరు ప్రకటన నోటీసు నందు కనబరిచిన ప్రతి యొక్క వాటిపై సప్లయి చేయు నాణ్యతా విషయములో నాణ్యత లోపించినట్లు గ్రామ పంచాయతీ వారు భావించినచో వెంటనే సదరు టెండరును రద్దు పరచుటకు గాను గ్రామ పంచాయతీ వారికి పూర్తిగా సర్వ హక్కులు గలవు.

మిగతా వివరములకు కార్యాలయము పని చేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.


ఇట్లు సం/- యస్. మహమ్మద్ రఫీ, పంచాయతీ అభివృద్ధి అధికారి గ్రామ పంచాయతీ, ఉరవకొండ.

# ట్యాంకు బండ్ తరహా చెరువు కట్టకై శ్రీకారం

## - పాలసముద్రం చెరువు కట్ట సుందరీకరణకు రూ.50 లక్షలు ఖర్చు - పనులు ప్రారంభించిన...మంత్రి సవితమ్మ, కలెక్టర్ శ్యాంప్రసాద్ - గజమాలతో మంత్రికి ఘన సత్కారం



గజమాలతో మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం




భూమిపూజతో పనులు ప్రారంభిస్తున్న మంత్రి, కలెక్టర్

గోరంట్ల, మార్చి 18 ప్రభాతవార్త

మండలంలోని 44వ జాతీయ రహదారి పాలసముద్రం క్రాస్ వద్ద గల చెరువు కట్ట 50 లక్షల ఖర్చుతో సుందరీకరణ కార్యక్రమాల్లో భాగంగా మంత్రి సవితమ్మ చేతుల మీదుగా బుధవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ పాలసముద్రం క్రాస్ చేరుకోగానే స్థానిక నాయకులు క్రేన్ సహాయంతో భారీ గజమాలతో మంత్రిని సన్మానిస్తూ ఆహ్వా నించారు. అనంతరం చెరువు కట్టపై ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం 50 లక్షల ఎన్ఆర్జిఎస్ నిధులతో చెరువు కట్ట సుందరీకరణ కార్యక్ర మాలకు నాంది పలుకుతూ భూమి పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, పార్టీ జిల్లా ఉపాధ్య క్షులు కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, గోపాల్‌రెడ్డి, నాగేనాయక్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత్, నారా లోకేష్ యువగళం వ్యవస్థా పకులు పచ్చ అశోక్, సర్పం చు నరసిం హ మూర్తి, సుబ్బారెడ్డి, బాలు, నిడిమామిడప్ప, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, ఆగిసం నాగరాజు, చింతా రామచంద్రరెడ్డి, మేకల జయరాం, ఎర్రబల్లి పద్మనాభరెడ్డి, చింతా భాస్క ర్‌రెడ్డి, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, బిజెపి హరినాథ్‌రెడ్డి, మనోహర్, మూ ర్తి, కట్టుబడి అంజి, మల్లాపల్లి మహమ్మద్, వెంకటరెడ్డి, కావేరి, పవిత్ర లతో పాటు ఎంపిడిఒ కమలాబాయి, ఇరిగేషన్ డిఇ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం




బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రాయదుర్గం మార్చి 18 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ మూల సూత్రాల్లో సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించేందుకు నిర్దేశించిన "దివ్యాంగ శక్తి" పథకాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సంక్షేమ శ్రేయో రాజ్యాన్ని స్థాపించాలని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత నందమూరి తారక రామారావు సంకల్పించారన్నారు. ఆయన సూచించిన అడుగుజాడల్లో కూటమి ప్రభుత్వం పయనిస్తూ, నేడు సంక్షే మానికి పెద్దపీట వేస్తోందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు, బాలి కలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని గత ఏడాది కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని గుర్తు చేశారు. అదేవిధంగా దివ్యాంగులకు కూ డా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగశక్తి పేరుతో ఈ పథకాన్ని ప్రారం భించడం జరుగుతోందన్నారు. సమాజంలో శారీరక ఇబ్బందులతో సతమత మవుతున్న దివ్యాంగ సోదర, సోదరీమణుల పట్ల మన ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ పథకం నిదర్శనమన్నారు. దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడ కుండా, తమ పనుల నిమిత్తం రాష్ట్రమంతా స్వేచ్ఛగా తిరిగేందుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం గొప్ప నిర్ణయమ న్నారు. 40శాతం పైగా శారీరక లోపం కలిగిన దివ్యాంగులకు ఇది వర్తిస్తుంద న్నారు. వారికి తోడుగా వెళ్లే సహా యకుడికి కూడా టికెట్ ధరలో 50 రాయితీ ఇవ్వడం ఈ పథకంలోని మాన వీ య కోణాన్ని చూపిస్తోందన్నారు. గతంలో దివ్యాంగుల పింఛన్ రూ. 3వేల నుండి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.6 వేలకు పెంచారన్నారు. ఈ ఖిదివ్యాంగ శక్తిఖి పథకం ఒక గొప్ప వరమని భావిస్తూ, ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజే శారు. సమాజంలో దివ్యాంగులను భాగస్వాములను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాయదుర్గం నియోజ కవర్గంలోని అర్హులైన ప్రతి దివ్యాంగ సోదర, సోదరీమణులందరూ ఈ పథకాన్ని సద్వినియోగపర్చు కోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులతో కలిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే అనంతరం బళ్లారి రోడ్డులోని సీతారామాంజనేయ కళ్యాణమం టపంలో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, బిజెపి నాయకులు అంబోజి రావ్, వసుంధర దేవి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కరేగౌడ మంజునాథ, మాజీ డైరెక్టర్ హనుమంతు, పూజారి శివ, జీలాన్, కరెన్న,ఆగ్రహారం కిరణ్, గుద్దిటి లోకేష్, ఆనంద్, బుదురు తిప్పేస్వమి,వై.వెంకటేశులు,ఆటో వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు మేలు కోరే ప్రభుత్వం చంద్రబాబుది..

## వ్యవసాయ అవసరాల కోసం రైతులకు రూ.20 వేలు జమ - రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి




రైతులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె

కొత్తచెరువు, మార్చి 18 ప్రభాతవార్త


రైతుల సంక్షేమానికి ఇబ్బందుల్లో ఉన్న రైతులను ఆదుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం లోని పోతులకుంట ,మరుకుంటపల్లి గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల ఆత్మహత్యల నివారణ కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20 వేలు రూపాయలు పంట పెట్టుబడి సాయం కింద వారి ఖాతాల్లో ఈ డబ్బులు జమ చేస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకొచ్చి పంట సాగు లో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని పొందే విధంగా ప్రభుత్వం అనేక విధాలుగా రైతులకు రాయితీ అందిస్తోందని తెలిపారు. ఎస్సీ , ఎస్టీ లకు డ్రిప్పు ,స్ప్రింకర్లు,వంద శాతం రాయితీతో మిగతా వర్గాలకు 90 శాతం రా యితీ తో డ్రిప్ ,స్ప్రింకర్లు ట్రాక్టర్లు, డ్రోన్లు రాయితీతో వ్యవసాయానికి అంది స్తోందని వీటిని రైతుల సద్వినియం చేసుకోవాలని మంచి లాభదాయకమైన పంటలు సాగు చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో 44,348 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ 86.87 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. కొత్త చెరు వు మం డలంలో7078 మందికి 1కోటి 68 లక్షలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా జమ చేశామని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త చెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారా యణ,టీడీపీ సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ ,మం డల టీడీపీ కన్వీనర్లు వలిపి శ్రీనివా సులు, రామకృ ష్ణ, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్ సూర్య నారాయణ ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కిలారి శ్రీనాథ్ , హర్ష,కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలపరిమితి ముగియడంతో కౌన్సిలర్ల సేవలను కొనియాడిన ఎమ్మెల్యే

## పదవులు శాశ్వతం కాదు మనం చేసిన సేవలే శాశ్వతం.. ఎమ్మెల్యే రాజు భవిష్యత్తులో నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని సూచన



మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సి లర్లకు ఘన సన్మానించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి




,సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు.

మడకశిర టౌన్ మార్చి 18 ప్రభాతవార్త.

పదవులు శాశ్వతం కాదు మనం చేసిన సేవలే శాశ్వతమని ఎమ్మెల్యే రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. బుధవారం మడకశిర మున్సిపాలిటీ పాలకవర్గం కాలపరిమితి ముగిసిన సందర్భంగా మడకశిర అభివృద్ధి కోసం పనిచేసిన మున్సిపల్ కౌన్సిలర్లను స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఘనంగా సత్కరించారు. మడకశిర మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మానసభ కార్యక్రమానికి ఎమ్మె ల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లకు శాలువాలు కప్పి, పూలదండ వేసి, జ్ఞాపికలు బహుకరించారు. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దే శించి ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ:మడకశిర నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు మడకశిర పట్టణాభివృద్ధికి పాలకవర్గం చేసిన సేవ కొనియాడదగినది. మారుమూల ప్రాంతంలో ఉన్న మడకశిరను అంచెలం చెలుగా అభివృద్ధిలోకి తీసుకొస్తున్నాం. కేవలం 20నె లల కూటమి పాలన లోనే నియోజకవర్గంలో గతంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాం. భవిష్యత్తులోనూ నియోజ కవర్గ అభివృద్ధితో పాటు మడ కశిర పట్టణాభివృద్ధి కోసం అనేక కార్యక్ర మాలు చేపడతాం. ఈ కార్యక్రమాలన్నింటిలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగ స్వామ్యం కావాలి. మడకశిర భావిపౌరులకు బంగారు భవిష్యత్తును అంది ంచేందుకు సహాయసహకారాలు అందించాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే సహాయ సహకారాలతో పట్టణంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అభివృద్ధి చేయడం జరిగింది.పదవి శాశ్వతం కాదు పదవిలో ఉన్నంత కాలం ఎంతవరకు ఎవరి పరిధిలో వాళ్ళు అభివృద్ధి చేసుకుంటూ వెళ్లడం జరిగిం దన్నారు. అందరూ కలిసి మంచి పేరు తీసుకురావడం జరిగిందని అన్నారు .వారికి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ: మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, కోఆప్షన్‌లందరు రాబోయే కష్టపడి అందరూ తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని తెలి పారు. ఎన్నికలు వచ్చేంతవరకు స్పెషల్ ఆఫీసర్ అందుబాటులో ఉం టారని తెలియజేశారు. భవిష్య త్తులో బాగా పదవులు లేకున్నా ప్రజల్లో ఉండి ప్రజలకి అందుబాటులో ఉండి మి అందరి సేవలు అందించాలన్నారు. ప్రజల యొక్క కష్టసుఖాలు విని ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లకు చైర్మన్ లందరికి ప్రత్యేకమైన టువంటి కృతజ్ఞ తలు తెలుపుతున్నామన్నారు. నీతిగా నిజాయితీగా పనిచేసే మున్సి పల్ కౌన్సిలర్లు అందరూ మున్సిపాలిటీ కి మంచి పేరు తీసుకొచ్చారని అన్నా.ఈ కార్యక్రమంలో మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు,.వైస్ చైర్మన్ లు ప్రభావతి. వెంకట లక్ష్మమ్మ, కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర. పార్వతమ్మ. ఉమా శంకర్. నాయక్. విక్రం. శ్రీనివాసులు. అంజమ్మ. లక్ష్మీనరసమ్మ. సిద్ధప్ప. రామచంద్రరెడ్డి. తిమ్మ క్క.కో ఆప్షన్ మెంబర్లు మున్సిపల్ కమిష నర్ జగన్నాథ్, కౌన్సిలర్లు, వారి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

# ఆంధ్ర ప్రదేశ్ విద్య దేశానికే ఆదర్శం





విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే కాలువ

రాయదుర్గం మార్చి 18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్లో అమలవుతున్న విద్యాభినయం భారతదేశంలో ఆదర్శమన, విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, రుచి, శుచిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యా ప్రయాణం ఓ మార్గదర్శకంగా కొనసాగుతుండటం అభినందనీయమన్నారు. రాయదుర్గం పట్టణ శివారులోని 21వ వార్డు పైతోటలో భక్త కన్నప్ప మున్సిపల్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులతో మధ్యాహ్న భోజన పథకంపై బుధవారం విద్యార్థులతో ఆయన ముఖాముఖి సంభాషించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులతో నేలపై కూర్చొని సహాపంక్తి భోజనం చేశారు. భోజనంలో ప్రతిరోజు అమల వుతున్న మెనూ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

సన్న బియ్యంతో వండిన అన్నంతో పాటు రుచి కరమైన పప్పు, సాంబారు, రసము కోడిగుడ్డు ఇస్తున్నట్లు విద్యార్థులు ఆయనకు వివరించారు. పిల్లలతో పాటు తాను కలిసి భోజనం చేశానని, ఎంతో రుచిగా, నాణ్యతగా ఉందని ఎమ్మెల్యే అభినంది ంచారు. పాఠశాలకు వస్తున్న పిల్లల్లో చాలామంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారేనని ఆయన తెలియజేశారు. ఇలాంటి కుటుంబాల నుంచి వస్తున్న పిల్లలకు బలవర్ధకమైన పౌష్టికాహారం అందించడం వల్ల చదువులో వారు శ్రద్ధగా రాణించగలుగుతారని అభిప్రాయపడ్డారు. వీరంతా సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవెర్చే దిశగా ప్రభుత్వం ఉత్తమ విద్యా విధానాన్ని కొనసాగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, పైతోట రామంజి, సీన, మధు, ఆంజనేయులు,సిద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో ఘనంగా దివ్యాంగశక్తి పథకం ప్రారంభం

## రిబ్బన్ కట్ చేసి బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు - స్వయంగా బస్సును నడిపి ప్రయాణీకులను ఉత్సాహపరచిన ఎం.ఎస్.రాజు - దివ్యాంగుల ప్రయాణీకులకు టిక్కెట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




దివ్యాంగుల శక్తి బస్సును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ మార్చి 18 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలా చేతుల మీదుగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం చేపట్టిన దివ్యాంగ శక్తి పథకాన్ని ఘనంగా ప్రారంభిం చారు. బుధవారం మడకశిర పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే సర్కిల్ వద్ద బస్సుకు ప్రత్యేక పూజలు చేసి , రిబ్బన్ కత్తిరించి, పచ్చజెండా ఊపి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా డ్రైవర్ గా మారారు. జ్యోతిరావు పూలే సర్కిల్ నుండి రాజీవ్ గాంధీ సర్కిల్ వరకు ఎం.ఎస్. రాజు బస్సును నడిపారు. అంతేకాదు ప్రయాణీకులకు కండక్టర్ మాదిరి టిక్కెట్లు ఇచ్చి దివ్యాంగుల శక్తి పథకం గురించి వివరించారు. దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువ మంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్ర ప్రజలకు అవసరమైన పథకాలను సరైన సమయంలో అందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లతో పాటు అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బలిజ కళ్యాణ మండపానికి మహర్దశ - రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు




ప్రహరీగోడ నిర్మాణం చేపడుతున్న దృశ్యం

తాడిపత్రి అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త


తాడిపత్రి పట్టణంలోని శ్రీనివాసపురంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయ బలిజ కళ్యాణ మండపానికి మహర్దశ రానుంది. దాదాపు 60 లక్షల రూపాయలతో అధునాతన సౌకర్యాలతో అభివృద్ధి పనులను తీర్చిదిద్దుతున్నారు. గతంలో ఉన్న పాలక సభ్యులు కళ్యాణ మండపానికి వచ్చిన నిధులు సక్రమంగా ఉపయోగించుకోకుండా దుర్వినియోగం చేశారు అన్న ఆరోపణలు ఉన్నాయి. కొత్తగా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన మాసూలు ప్రసాద్ బలిజ సంఘం నాయకులు, కులస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కళ్యాణ మండపాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. గతంలో చేసిన తప్పులు తా ము చేయకూడదని నూతన కార్యవర్గ సభ్యులు పారిశ్రామికవేత్తలతో మాట్లాడి దాదాపు 60 లక్షల రూపాయలను కళ్యాణ మండపం అభివృద్ధి కోసం డబ్బులు తీసుకుని వారికి రెండు సంవత్సరాల లోపు చెల్లించే విధంగా మాట్లాడి అందరికీ అవగాహన కల్పించడంతో కార్యవర్గ సభ్యులతో పాటు పారిశ్రామికవేత్తలు అందరూ కలిసి తమ వంతు సహాయంగా లక్ష రూపాయల నుంచి 25 వేల రూపాయల వరకు డబ్బులు అందజేశారు. దాదాపు 40 లక్షల రూపాయలతో కళ్యాణ మండపం ఇంటీరియల్ డెకరేషన్, వధువు, వరుడు గదులను రీ మోడలు చేసి ఆధునీకరించారు. ఫర్నీచర్‌ను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచారు. ప్రహరీ గోడ కూలిపోవడంతో దాదాపు 20 లక్షల రూపా యలతో నిర్మిస్తున్నారు. మున్సిపాలిటీకి చెల్లించాల్సిన 6.5 లక్షల పన్నును చెల్లిస్తున్నారు. అధికారులతో మాట్లాడి కళ్యాణ మండపం నుంచి వచ్చే మురు గునీరు, వ్యర్థ పదార్థాలు బయ టకు వెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నారు. తమపై నమ్మకం ఉంచిన జె.సి ప్రభాకర్‌రెడ్డికి రుణపడి ఉంటామని బలిజ కులస్తులకు అందుబా టులో ఉంటూ వారి సంక్షేమా నికి కృషి చేస్తామని అధ్యక్షులు మాసులు ప్రసాద్ పేర్కొ న్నారు. కళ్యాణ మండపాన్ని అన్ని కులాల వారికి వివాహాది శుభకార్యాలకు అందు బాటు ధరలో అద్దెకు ఇస్తామని తాడిపత్రి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

# పాఠశాలల్లో ఇబ్బందులు ఉంటే చెప్పండి.. పిల్లలకు ఇబ్బంది రానివ్వద్దు

## - కస్తుర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



భోజనం రుచి చూస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

రామగిరి, మార్చి 18 ప్రభాతవార్త

గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వం విద్య కోసం ఖర్చు చేస్తోందని, అలాంటి సమయంలో ఫలితాలు కూడా అలానే ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల యూనిఫాం, తరగతి గదులు, పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత, వంట గది, స్టోర్ రూం వంటివి నిశితంగా పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం విద్యార్థుల కందిస్తున్న "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" నాణ్యతను చూశారు. భోజనం రుచి చూసి.. పిల్లలకు స్వయంగా తానే వడ్డించారు. అనంతరం వారితోనే కలిసి భోజనం చేశారు. భోజనం ప్రతిరోజు ఇలానే ఉంటుందా.. లేదా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అన్నది ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం పై సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సునీత.. వంటగది, స్టోర్ రూమ్, పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపల్ ఇతర సిబ్బందికి సూచించారు. అదే సమయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాఠశాలలో ఉన్న సమస్యల గురించి చర్చించారు. పాఠశాలలో మంచి నీటి కోసం ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, నీటి కోసం కొత్తగా బోర్ వేయించాలని, విద్యార్థులకు ఆటస్థలం మంజూరు చేయించాలని, ప్రస్తుతం ఉన్న ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని, అలాగే పాఠశాలలోని గదుల గోడలకు రంగులు వేయించాలని కోరారు. కచ్చితంగా వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. నిధులు వచ్చేలా చూస్తామని ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం 1కోటి 25 లక్షల ఎస్.ఎస్.ఏ నిధులతో నిర్మిస్తున్న కస్తూరిబా బాలికల జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులను పరిశీలించారు. పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

**వ్యవసాయంలో మెలకువలు పాటిస్తేనే లాభాలు : ఎమ్మెల్యే సునీత :** వ్యవసాయంలో ఎప్పటికప్పుడు పరిస్థితులు తెలుసుకుంటూ మెలకువలు పాటిస్తేనే మంచి దిగుబడులు, లాభాలు ఉంటాయని ఎమ్మెల్యే పరిటాల సునీత రైతులకు సూచించారు. రామగిరి మండల కేంద్రంలో ఆమె రైతన్నమీ కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వ్యవసాయానికి సంబంధించిన అవగాహన కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం చేప ట్టిన కార్యక్రమాలు, అలాగే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. ప్రస్తుతం ఏ పంటలు సాగు చేస్తున్నారు.. పంటలు ఏ దశలో ఉన్నాయి.. దిగుబడులు ఎలా ఉన్నాయి.. వ్యవసాయా ధికారులు మీకు అందుబాటులో ఉంటున్నారా లేదా వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. గతంలో లాగా మూస పద్ధతిలో వ్యవసాయం చేసి చాలా మంది నష్టపోతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ప్రస్తుతం ఏ పంట వేస్తే నీరు సరిపోతుంది.. దిగుబడులు ఏ నేలలో వస్తా యి.. దిగుబడులకు తగిన విధం గా లాభాలు ఉంటాయా లేదా వైరస్ లు వంటివి సోకితే ఎలాంటి మందులు వాడాలి వంటి పూర్తి అవగాహనతో వ్యవసాయం చేయాలన్నారు. అధికారులు సిబ్బంది కూడా రైతులకు అందుబాటులో ఉండి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. అధికా రులు స్పందించకపోతే.. స్థానిక నాయకుల ద్వారా తమ దృష్టికి తీసుకురా వాలన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు 20వేలు ప్రభుత్వం ఇచ్చిందని.. విత్తనాలు, ఎరువులు వంటివి కూడా సబ్సిడీపై ఇస్తోందని ఎమ్మెల్యే సునీత వివరించారు.

# తొమ్మిది మంది ఒకవైపు..ఒకరు మరోవైపు

## ః ఏది నిజం..ఏది అబద్ధం..? ః తొలగింపు కోసమేనా పట్టింపు..? ః అధికారులకు తలనొప్పిగా మారిన 'వాత'



చిన్నారిని విచారిస్తున్న సీడీపీవో సాజిదాబేగం

యాడికి(తాడిపత్రి), మార్చి18, ప్రభాతవార్తః

యాడికి మండలం చిక్కేపల్లి అంగన్‌వాడీ కార్యకర్తపై వచ్చిన ఆరోపణ విషయంలో తొమ్మిది మంది ఆమె వైపు నిలబ డగా..ఒకరు మాత్రమే మరోవైపు బలపరచడం విశేషం. చిక్కపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యనభ్యసిస్తున్న 4 ఏళ్ల చిన్నారి లహరి శరీరంపై కార్యకర్త లోకేశ్వరి వాతలు పెట్టిందని చిన్నారి తల్లి వనజ ఈ నెల 16న పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై ఐసీడీఎస్ సీడీపీవో సాజిదాబేగం, పర్యవేక్షకురాలు విజయ కుమారి బుధవారం చిక్కేపల్లికి వచ్చి క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. 17.02.2026న తన కూతురి శరీరంపై వాతలు పెట్టిందని చిన్నారి తల్లి వనజ చేసిన చేసిన ఆరోపణపై ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు విజయకుమారి ఫిబ్రవరి 22ననే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి గ్రామస్థుల అభిప్రాయాల మేరకు నివేదికను సమర్పించారు. చిన్నారి ఫిబ్రవరి 17న అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే సందర్భంలోనే చిన్న చిన్న దోకుడు గాయాలతో వచ్చిందని, ఏమైందని తామడిగితే కోన తిరుణాలలో కిందపడిపోవడంతో గాయాల యయ్యాని చిన్నారి చెప్పిందని కార్యకర్త లోకేశ్వరి, ఆయాలు కూడా వాంగ్మూ లమిచ్చారని ఆ నివేదికలో పేర్కొన్నారు. చిన్నారికి అయిన గాయంపై వైద్యు ల అభిప్రాయాన్ని తీసుకుందామని, చిన్నారిని తాడిపత్రి ప్రభుత్వ వైద్యుల వద్దకు తీసుకురమ్మని పలుసార్లు చెప్పినా చిన్నారి తల్లి వాయిదాలు వేస్తూ తిరస్కరిస్తోందని సదరు నివేదికను రూపొందించారు.

గ్రామస్థులు కూడా అలాంటిది ఏదీ జరగలేదని చెప్పారని సదరు నివేదికలో పేర్కొన్నారు. అయితే చిన్నారి తల్లి వనజ గత నెల 23న పీజీఆర్ఎస్‌లో ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో యాడికి సీఐ శ్రీనివాసులు విచారణ చేపట్టి నివేదికలను ఉన్నతాధికారులకు పంపారు. ఈ నివవేదికలోనూ కార్యకర్త లోకేశ్వరిపై ఫిర్యాది వనజ చేసిన ఆరోపణలు అవాస్తవాలని, ఆమె తన వ్యక్తిగత ద్వేషంతోనూ, తప్పుడు సమాచారంతో ఈ ఫిర్యాదు చేసిందని యాడికి పోలీసులు ఈ నెల 9న నివేదిక పంపారు. అయితే వనజ ఈ నెల 16న మరోసారి పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడంతో సీడీపీవో మరోసారి విచారణ చేపట్టారు. బుధవారం చేపట్టిన విచారణ లోనూ గ్రామస్థులు కార్యకర్త లోకేశ్వరికి అండగా నిలబడి ఆమెపై వచ్చిన ఆరోపణలు అవాస్తవాలని పేర్కొనడ మేగాక, చిక్కేపల్లి సర్పంచితో సహ అంగన్‌వాడీ కేంద్రం లోని 9 మంది చిన్నారుల తల్లులు కార్యకర్తకు అనుకూల ంగా సంతకాలు కూడా చేసి వాంగ్మూల మి చ్చారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఐసీడీఎస్ అధికా రులు తెలిపారు. కార్యకర్త తొలగింపు కోసమే రాజకీయ వేదింపుల్లో భాగంగా ఈ తతంగమంతా జరుగుతోందనే వాదనలు గ్రామస్థుల నుంచి బలంగా వినిపిస్తుండటం గమనార్హం. ఈ 'వాత'ల ఆరోపణలు తమకు తలనొప్పిగా మారాయని అధికా రులు అసహనం వ్యక్తం చేస్తుండటం విశేషం.

# మడకశిరకు శాశ్వతంగా తాగునీరు సమస్యలేని విధంగా చేయడమే నా లక్ష్యం.. ఎమ్మెల్యే రాజు

## రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్లు ప్రతిపాదనలు సీఎం దృష్టికి తీసుకు వెళ్ళాం - హంద్రీనీవా కృష్ణ జలాల ద్వారా మడకశిర నుండి అమరాపురం వరకు అన్ని చెరువులకు వస్తున్నాయి - నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా 20 వాటర్ ట్యాంకర్లను అందుబాటులో ప్రజలకు ఉంచుతున్నామన్నారు.

మడకశిర టౌన్ మార్చి 18 ప్రభాతవార్త.

మడకశిరకు శాశ్వతంగా తాగునీరు సమస్యలేని విధంగా చేయడమే నా లక్ష్యమని జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజు మాట్లాడుతూ : మడకశిర నియోజకవర్గంలో శాశ్వత నీటి పరిష్కారం కోసం త్వరలో రాళ్లపల్లి రత్నగిరి రిజర్వాయర్లు పూర్తి చేయడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. రాళ్లపల్లి రిజర్వాయర్ కి బిపిఆర్ స్థాయిలో పనులు పూర్తి అయ్యాయని ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. బైపాస్ కెనాల్ కూడా మొదటిగ పూర్తి చేసి ఆ నిర్మాణం పూర్తి అయిన తర్వాత పనులు కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో సాగునీరు కానీ త్రాగునీరు కానీ రాకుండా గత 50 సంవత్స రాల కాలంలో గత పాలకులు నిర్లక్ష్యానికి గురి అయినటువంటి మడకశిర నియోజకవర్గానికి నీటి సమస్యలు లేకుండా చూడడమే నా లక్ష్యమన్నారు. రైతులకు సాగునీరు కానీ తాగునీరు కానీ అధికమిస్తూ నియోజకవర్గానికి అన్ని వైపుల నుండి నిధులు తీసుకువచ్చి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఆయన తెలియజేశారు. పది రోజుల లోపు ఇవి కూడా నిధులు విడుదల అవుతాయి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న టువంటి ప్రజలు తాగునీటి సమస్యను ఈ వేసవికాలంలో భయాందోళనకు గురికావద్దన్నారు. అన్ని గ్రామాలకు ప్రత్యేక దృష్టితో అధికారులను సమన్వయం చేసుకొని 24 గంటల పాటు పంచాయతీ సెక్రటరీలు,ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్, అధికారులతో ఒక వాట్సాప్ గ్రూప్ ను తయారు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్య ఉన్నటువంటి ప్రాంతాల నుంచి మాకు సమాచారం వచ్చిన వెంటనే ఆ గ్రూపులో సమాచారం తీసుకుని పనిచేసే విధంగా అధికారులు, మేము చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ప్రజలకు కచ్చితంగా వేసవిలో ఎటువంటి సమస్య రాకుండా నిత్యం అధికారుల పర్యవేక్షణలతో పాటు మా కూటమి ప్రభుత్వం నాయకు లు, కార్యకర్తలు కానీ ప్రజలకు అందుబాటులో ఉంటూ మీకు పని చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మూడు నెలల కాలంలో ఈ సమస్యను అధికమించి వచ్చే సంవత్సరం నాటికి కచ్చితంగా ఇప్పుడు రాబోయే జేజేయం 33 కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రితో మాట్లాడి ఇంకా కొంచెం ఎక్కువ నిధులు తీసుకువచ్చి మడకశిర నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలను కచ్చితంగా భవిష్యత్తులో పునరావృతం కాకుండా అహర్నిశలు పనిచేస్తామని నియోజకవర్గ ప్రజలు గమనించాలని కోరారు .